
సాక్షి
హనుమకొండ
శుక్రవారం | 10 | నవంబర్ | 2023



పుష్‌పుల్ రైళ్ల సర్వీస్‌లు రద్దు..
కాజీపేట సబ్ డివిజన్ పరిధిలో రైల్వే అభివృద్ధి పనులతో పలు ప్యాసింజర్ రైళ్లతో పాటు పుష్‌పుల్ రైళ్ల సర్వీస్‌లను రైల్వే అధికారులు రద్దుచేశారు. - IIలో▸



కేఎంసీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం
కేఎంసీలో ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ అధ్యక్షతన గురువారం యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. - IIలో▸

గరిష్ఠం/కనిష్ఠం
$32^0/21^0$

వాతావరణం
జిల్లాలో ఉదయం నుంచి ఎండగా ఉంటుంది. సాయంత్రం ఆహ్లాదంగా ఉంటుంది. రాత్రివేళ మంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

ఓటు హక్కు వినియోగించుకోవాలి



నయీంనగర్: శాసనసభ ఎన్నికల్లో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని హనుమకొండ డీఎంహెచ్ఓ బి.సాంబశివరావు కోరారు. గురువారం హనుమకొండ పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు, సిబ్బందితో కలిసి స్వీప్ అవగాహన ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన వారితో ఓటరు ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ మదన్ మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ యాకూబ్ పాషా, యూపీహెచ్‌సీ డాక్టర్ దీప్తి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు ఉమశ్రీ, వాణిశ్రీ, హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారులు, యూపీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు వన్ వే స్పెషల్ ట్రైన్

కాజీపేట రూరల్: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాజీపేట జంక్షన్ మీదుగా శుక్రవారం ప్రత్యేక రైలును నడిపించనున్నారు. కేఎస్ఆర్ బెంగళూరు-హజరత్ నిజాముద్దీన్ (06520) మధ్య ఈనెల 10వ తేదీ శుక్రవారం వన్ వే స్పెషల్ ట్రైన్‌ను నడిపిస్తున్నట్లు గురువారం రాత్రి రైల్వే అధికారులు తెలిపారు. ఈరైలు శుక్రవారం బెంగళూరులో బయల్దేరి ఆదివారం ఉదయం 8:30 గంటలకు హజరత్ నిజాముద్దీన్‌కు చేరుకుంటుంది. ఈఎక్స్‌ప్రెస్‌కు సికింద్రాబాద్ డివిజన్‌లో వికారాబాద్, సికింద్రాబాద్, కాజీపేట, బల్లార్షా రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

న్యాయమూర్తులకు పదోన్నతులు, బదిలీలు

వరంగల్ లీగల్: రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ సివిల్ జడ్జిలకు పదోన్నతులు కల్పిస్తూ.. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులకు అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతులు లభించగా.. మరో ఇద్దరు అదనపు జిల్లా జడ్జిలు బదిలీ అయ్యారు. ఒక న్యాయమూర్తిని పదోన్నతిపై హనుమకొండ ఫ్యామిలీ కోర్టుకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి మండ వెంకటేశ్వరరావుకు అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతి కల్పించి హైదరాబాద్ 16వ అడిషనల్ చీఫ్ జడ్జిగా బదిలీ చేశారు. హనుమకొండ సీనియర్ సివిల్ జడ్జి అప్పల నర్సింహామూర్తిని అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతిపై సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 17వ అడిషనల్ చీఫ్ జడ్జిగా నియమిస్తూ బదిలీ చేశారు. కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీదేవి అదనపు జిల్లా జడ్జిగా పదోన్నతి పొంది, హనుమకొండ జిల్లా రెండో అదనపు జిల్లా కోర్టు (ఫ్యామిలీ కోర్టు) జడ్జిగా బదిలీపై రానున్నారు. ప్రస్తుతం ఫ్యామిలీ కోర్టు జడ్జిగా ఉన్న బి.అపర్ణను ఇక్కడే మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. మొదటి అదనపు జిల్లా కోర్టు జడ్జిగా ఉన్న టి.జయలక్ష్మిని రంగారెడ్డి జిల్లా 10వ జిల్లా అండ్ సెషన్స్ జడ్జిగా నియమిస్తూ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన న్యాయమూర్తులు వారం రోజుల్లో తమకు కేటాయించిన స్థానాల్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి

నయీంనగర్: ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్‌రెడ్డి, పూల రవీందర్ అన్నారు. గురువారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, ఉద్యోగుల జీవన స్థాయిని పెంచిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షుడు వీరమల్ల నర్సింగరావు, పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు బాల్నె రవీందర్, పీఆర్టీయూ మాజీ లీడర్ సదాశివుడు పాల్గొన్నారు.

సెంచరీ దాటింది!

ఉమ్మడి జిల్లాలో ఒక్కరోజే.. 113 నామినేషన్ల దాఖలు

- ఏకాదశి ముహూర్తంతో 12 నియోజకవర్గాల్లో పెద్దఎత్తున సమర్పించిన అభ్యర్థులు
- ప్రధాన పార్టీలకు పోటీగా స్వతంత్రుల నామినేషన్లు
- ముందస్తు జాగ్రత్తగా ఒకే పార్టీనుంచి ఇద్దరు, ముగ్గురు దాఖలు
- ర్యాలీలు, కళాకారుల నృత్యాలతో కోలాహలం
- నాయకులు, కార్యకర్తలతో సందడిగా ఆర్ఓ కార్యాలయాలు





పరకాల: నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి





స్టేషన్‌ఘన్‌పూర్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామారావు, ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

సాక్షి నెట్‌వర్క్: నామినేషన్ల దాఖలు ఘట్టం చివరి దశకు చేరుకుంది. ఏకాదశి కావడం, దాఖలుకు ఒక్కరోజే గడువు ఉండడంతో గురువారం భారీగా దాఖలయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి 12 నియోజకవర్గాలతో పాటు హుజూరాబాద్ నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు, చిన్న పార్టీల వారు తమ నామినేషన్లను సమర్పించారు. ఒక్కరోజే.. 113 నామినేషన్లు దాఖలయ్యాయి. అంతకుముందు అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. వివిధ కళాకారుల నృత్యాలు, డప్పు వాయిద్యాలతో సందడి నెలకొంది.

పశ్చిమలో 18 నామినేషన్లు

కాజీపేట: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 13 మంది 18 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్.రమేశ్ తెలిపారు. గుర్రం జక్కయ్య (స్వతంత్ర), కోగిల రూప (ధర్మ సమాజ్ పార్టీ), ఫరూక్ అహ్మద్ హస్సన్ (స్వతంత్ర), జంగా రాఘవ రెడ్డి (కాంగ్రెస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), మధుకర్ జన్ను (బీజేపీ, స్వతంత్ర), సయ్యద్ సహాజీ హసీర్ (ఆజాద్ సమాజ్ పార్టీ), సౌమ్యశ్రీ ఆకుతోట (విద్యార్థుల రాజకీయ పార్టీ), నాయిని రాజేందర్‌రెడ్డి (కాంగ్రెస్ పార్టీ రెండు సెట్లు), డాక్టర్ నానిశ్రీ గోదారెడ్డి (కాంగ్రెస్), ఇమ్మడి రవి (స్వతంత్ర రెండు సెట్లు), రావు పద్మ (బీజేపీ), సాయిని రవీందర్ (భారత చైతన్య యువ జన పార్టీ) ఉల్లెంగుల యాదగిరి (కాంగ్రెస్, ఇండిపెండెంట్)గా నామినేషన్లు వేశారు.

వరంగల్ తూర్పులో 16 మంది

వరంగల్: వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం 16 మంది అభ్యర్థులు 16 నామినేషన్లు దాఖలు చేశారు. కొండా సురేఖ, కొండా మురళీధర్‌రావు(కాంగ్రెస్), ఎర్రబెల్లి ప్రదీప్‌రావు (బీజేపీ), పనికెల శ్రీనివాస్ (న్యూ ఇండియా), వావిలాల రాజేందర్(భారతీయ స్వదేశీ కాంగ్రెస్), బోళ్ల రామకృష్ణ, రాజనాల శ్రీహరి, తోట లింగమూర్తి, పోలేపాక చంద్రకళ, పల్లకొండ మల్లీశ్వరి, పబ్బా భానులక్ష్మణ్, ఎదులాపురం కార్తీక్, ఆడెపు నగేశ్ (స్వతంత్ర) దాఖలు చేశారు. పుష్పిత లయ(బీఎస్పీ), సిద్ధం నరేశ్ (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), కేడల ప్రసాద్ (ధర్మ సమాజ్)లు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్‌బాషాకు నామినేషన్లు అందజేశారు.

డోర్నకల్‌లో నాలుగు నామినేషన్లు..

మరిపెడ: డోర్నకల్ అసెంబ్లీ స్థానానికి గురువారం నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో పోరిక ప్రమీల, జాటోత్ రామచంద్రుడు (స్వతంత్ర అభ్యర్థులు), పార్వతి గుగులోత్ (బీఎస్పీ), బాదావత్ రాజేశ్ (రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా) నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు తెలిపారు.

మహబూబాబాద్‌లో ఎనిమిది..

మహబూబాబాద్: మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి ఆరో రోజు ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. నూనావత్ రమేశ్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా, భూక్య బాలు నాయక్ బీజేపీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. గుగులోత్ శేఖర్ (బీఎస్పీ), మంగిలాల్ (స్వతంత్ర), జాటోత్ బిచ్యానాయక్ (ఎంసీపీఐ), నూనావత్ రమేశ్, ధరావత్ వెంకన్న (స్వతంత్ర), జాటోత్ చక్రావతి (ధర్మ సమాజ్) నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి అలివేలు తెలిపారు.

హుజూరాబాద్‌లో ఈటల..

కమలాపూర్: హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థిగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు.

పరకాలలో 11 మంది..

పరకాల: పరకాల అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో సహా 11 మంది(16సెట్లు) నామినేషన్లు దాఖలు చేశారు. చల్లా ధర్మారెడ్డి(బీఆర్ఎస్), రేవూరి ప్రకాశ్‌రెడ్డి(కాంగ్రెస్), డాక్టర్ పి.కాళీప్రసాద్‌రావు(బీజేపీ), చల్లా జ్యోతి(బీఆర్ఎస్), అబ్బాడి బుచ్చిరెడ్డి (భారత చైతన్య యువజన పార్టీ), గోనె కుమారస్వామి (ఎంసీపీఐ), శనిగరపు రమేశ్‌బాబు (పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా), దొంతుల శ్రవణ్‌కుమార్ (భారతీయ స్వదేశీ కాంగ్రెస్)తో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా గుండా రాము(కీర్తినగర్), ఉప్పల శ్రీనివాస్(ఖాదర్‌పేట), సోల్తి కిరణ్‌కుమార్ గౌడ్(బొల్లికుంట) నామినేషన్ దాఖలు చేశారు.

వర్ధన్నపేటలో 10 నామినేషన్లు..

వర్ధన్నపేట: వర్ధన్నపేట అసెంబ్లీ స్థానానికిపది మంది నామినేషన్ దాఖలు చేశారు. వారిలో అరూరి రమేశ్ (బీఆర్ఎస్), కొండేటి శ్రీధర్(బీజేపీ), ఎండీ అప్సర్ (కాంగ్రెస్ అభ్యర్థి తరఫున), ఐత ప్రవీణ్(భారత చైతన్య యువజన పార్టీ), రొడ్డ మురళీ కృష్ణ (ధర్మసమాజ్), గోల్కొండ కుమార్(సీపీఐఎంఎల్ లిబరేషన్), తాటికాయల సతీశ్‌బాబు, పోతరాజు నర్సింహరాజు(స్వతంత్ర), శ్రీఆర్‌సీనా ప్రేమ్‌రెడీ రిపిక(ఆమ్‌ఆద్మీ), పెద్ద లింగన్న(తెలంగాణ ద్రవిడ ప్రజల) నామినేషన్ దాఖలు చేశారు.

నర్సంపేటలో ఎనిమిది..

నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గంలో ఎనిమిది మంది అభ్యర్థులు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి (బీఆర్ఎస్), దొంతి మాధవరెడ్డి (కాంగ్రెస్) పార్టీ, కంభంపాటి పుల్లారావు(బీజేపీ), గుండాల మదన్‌కుమార్ (బీఎస్పీ), గటిక అజయ్‌కుమార్ (బీజేపీ), ప్రేమ్‌లాల్ బానోతు(స్వతంత్ర), ఆరెల్లి లలిత (జన శంఖారావం) నామినేషన్లు సమర్పించినట్లు ఆర్ఓ కృష్ణవేణి తెలిపారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తరఫున తక్కళ్లపల్లి రవీందర్‌రావు నామినేషన్ వేశారు.

భూపాలపల్లిలో ఆరు..

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి నియోజకవర్గానికి గురువారం 6నామినేషన్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి రమాదేవి తెలిపారు. వారిలో గండ్ర వెంకటరమణారెడ్డి (బీఆర్ఎస్), ఎస్.అఖిల్‌రెడ్డి(జనశంఖారావం), చేపూరి ఓదెలు యాదవ్(భారత్ డెవలప్), రమేష్ గుప్తా(స్వదేశీ కాంగ్రెస్), స్వతంత్ర అభ్యర్థులుగా మంతెన సంపత్, కొటం రవిపటేల్ ఉన్నారు.

ములుగులో నాలుగు..

ములుగు: ములుగు అసెంబ్లీ స్థానానికి డాక్టర్ అజ్మీరా ప్రహ్లాద్ (బీజేపీ), భూక్య జంపన్న(బీఎస్పీ), నూనావత్ చంద్రూనాయక్ (ఎంసీపీఐ(యూ) నామినేషన్ సమర్పించారు. అంతకుముందు బీజేపీ నాయకులు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి ధనసరి సీతక్క బుధవారం సాధారణ నామినేషన్ వేయగా గురువారం పార్టీ బీ ఫాంతో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఎనిమిది నామినేషన్‌లు పడ్డాయి.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎనిమిది..

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఓ వాసం రామ్మూర్తి తెలిపారు. దాఖలు చేసిన వారిలో డాక్టర్ గుండె విజయరామారావు(బీజేపీ), కడియం శ్రీహరి, రెండు సెట్లు(బీఆర్ఎస్), సింగపురం ఇందిర, మూడో సెట్(కాంగ్రెస్), తాటికాయల సుజిత్ కుమార్(తెలంగాణ రిపబ్లిక్ పార్టీ), ఏఆర్.నేనాప్రేమ్ రెడీ రిపికా(స్వతంత్ర), మోత్కుపల్లి ప్రభాకర్(స్వతంత్ర), భాస్కుల నాగరాజు(స్వతంత్ర), చిలుక వర్షపృథ్వీ(స్వతంత్ర) ఉన్నారు.

జనగామలో ఏడు..

జనగామ: నియోజకవర్గానికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి (కాంగ్రెస్), ఆరుట్ల దశమంతరెడ్డి(బీజేపీ), పల్లా రాజేశ్వర్‌రెడ్డి(బీఆర్ఎస్, రెండోసెట్), మోకు కనకారెడ్డి(సీపీఎం), బూర భవానీరుషి(స్వతంత్ర), చిరంజీవి గొల్లపల్లి(ధర్మసమాజ్‌పార్టీ), మహిపాల్ రెడ్డి ఇర్రి(యుగ తులసిపార్టీ) నామినేషన్లు వేశారు.

పాలకుర్తిలో ఏడు..

పాలకుర్తి నియోజకవర్గంలో మామిడాల యశస్విని(కాంగ్రెస్), పులిగిల్ల భిక్షపతి(స్వతంత్ర), రాజ్‌కుమార్ నేనావత్(విద్యార్థుల రాజకీయ పార్టీ), రామ్మోహన్‌రెడ్డి లేగ(బీజేపీ), నరేంద్ర వాంకుడోతు (బహుజన ముక్తి పార్టీ), భూపాల్‌గౌడ్ చీకటి(ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ), బానోతు భాస్కర్(స్వతంత్ర) నామినేషన్లు దాఖలు చేశారు.

రిటర్నింగ్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల హోరాహోరీ నినాదాలు
- అడ్డుకున్న పోలీసులు



బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు

పరకాల: ప్రధాన పార్టీల అభ్యర్థులంతా గురువారం ఏకాదశి కావడంతో మంచిరోజు అని.. నామినేషన్లు వేసేందుకు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో అక్కడ కార్యకర్తల కోలాహలం నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నామినేషన్ వేసి బయటకు రాకముందే.. బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలోకి వెళ్లారు. ఇరువురి నామినేషన్ల కోసం బయట వేచి చూస్తున్న రెండు పార్టీల కార్యకర్తలు విజయం తమదే అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఏసీపీ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు వారిని దూరంగా వెళ్లగొట్టారు.

నియమావళిని ఉల్లంఘించిన అరూరి!

ఐనవోలు: ఐనవోలు ఆలయంలో గురువారం ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు. వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసే ముందు ఉదయం ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. పార్టీ ఇచ్చిన బీ ఫాంతో పాటు నామినేషన్ పత్రాల్ని మల్లన్న పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు జరిపారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం చేశారు. ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే అరూరి రాజకీయ విమర్శలు చేశారు. పార్టీ పథకాలను ప్రస్తావించి మూడోసారి గెలిపించాలని కోరారు. ఈక్రమంలో కార్యకర్తలు జై బీఆర్ఎస్, జై అరూరి అంటూ నినదించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి నియంత్రణ కోల్పోయి.. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఆలయ ప్రాంగణంలో రాజకీయాలు మాట్లాడడం తగదని పలువురు చర్చించుకున్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు..

- కళా ఉత్సవ్ పోటీలు
- డీఈఓ ఎండీ అబ్దుల్‌హై



విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేస్తున్న అధికారులు

విద్యారణ్యపురి: విద్యార్థుల్లో కళాప్రతిభను వెలికితీసేందుకు కళాఉత్సవ్ పోటీలు దోహదం చేస్తాయని హనుమకొండ డీఈఓ ఎండీ అబ్దుల్‌హై అన్నారు. గురువారం హనుమకొండలోని ప్రభుత్వ 'ప్రాక్టీసింగ్ పీఎస్, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు. ఇందులో క్వాలిటీ కో–ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఎ.మధుసూధన్‌రెడ్డి, ప్రాక్టీసింగ్ హైస్కూల్ హెచ్‌ఎం జగన్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఉప్పలయ్య, సోషల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్ ప్రకాశ్ పాల్గొన్నారు.

విజేతలు వీరే..

జిల్లా స్థాయి కళా ఉత్సవ్‌లో ఓకల్ క్లాసిక్ విభాగంలో ఎస్.సంజయ్, ఎండీ రోహానా, ఓకల్ (ఫోక్)లో ఎస్.రంజిత్‌కుమార్, బి.ప్రసన్న, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్(పర్కసివ్)లో ఎస్.రక్షిత్, పి.అక్షర, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ (మెలోడీ)లో ఎం.అభిషేక్, డి.సిరి, డ్రామా (సోలో)లో ఎం.సిద్దార్థ, ఐ.మృదులత, వర్చువల్ ఆర్ట్ (2డీ)లో ఎం.స్టీవెన్‌రాజ్, ఎండీ సమీన్, వర్చువల్ ఆర్ట్ (3డీ) విభాగంలో ఎండీ గౌస్ మొయినుద్దీన్, జి.మమత విజేతలుగా నిలిచినట్లు జిల్లా క్వాలిటీ కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదం

బాలలు శాస్త్రవేత్తలుగా ఎదిగేలా సైన్స్ కాంగ్రెస్ ఉపయోగపడుతుందని హనుమకొండ డీఈఓ ఎండీ అబ్దుల్‌హై అన్నారు. గురువారం హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో జిల్లా సైన్స్ అధికారి, బాలల సైన్స్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా కో–ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాసస్వామి, బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా అకాడమిక్ కో–ఆర్డినేటర్ దొంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి మూడు ప్రాజెక్టులు

జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పెంబర్తిలోని ఏకశిల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.సున్విత, కె.అశ్విత రూపొందించిన 'ఎడారి మొక్కలు విద్యుదయస్కాంత ధార్మికతను తగ్గించగలవా' ప్రాజెక్టు, డిస్నీల్యాండ్ ఉన్నత పాఠశాల ఒగ్లాపూర్ ఎం.కీర్తవరుణ్, కార్తీక్ రూపొందించిన 'మ్యాన్‌హోల్ డిటెక్టింగ్ సిస్టమ్' ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ప్రత్యేకావసరాలు గల విద్యార్థుల విభాగం నుంచి ఎం.కీర్తి కౌశిక్ రూపొందించిన 'అంధుల కోసం మూడో కన్ను' ప్రాజెక్టు కూడా రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఆయా విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందించారు.

'కోడ్' మీరితే కొరడా

పోలీసుల రక్షణ వలయంలో ఉమ్మడి జిల్లా

- 24 చెక్‌పోస్టులు.. 7,798 మంది బైండోవర్
- రూ.4.48 కోట్ల నగదు, ఆభరణాలు సీజ్
- 208 ఆయుధాలు స్వాధీనం
- ప్రచార సరళి, ఉల్లంఘనలపై నిఘా



ఉమ్మడి జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



ఉన్నతాధికారుల పర్యవేక్షణ కోసం చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు (సర్కిల్‌లో)

సాక్షిప్రతినిధి, వరంగల్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు ఉమ్మడి జిల్లాలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఆరు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, ఎస్పీలు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారంతో నామినేషన్ల ఘట్టానికి తెర పడనుండగా.. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం ప్రచారం మరింత హోరెత్తనుంది. ఈనేపథ్యంలో అభ్యర్థుల వ్యయం అంచనా వేసేందుకు స్పెషల్ టీమ్‌లను కూడా రంగంలోకి దింపేందుకు ఏర్పాట్లు చేశారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి..

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణలోకి మావోయిస్టులు ప్రవేశించే అవకాశం ఉందన్న సమాచారం మేరకు కాళేశ్వరం, ఏటూరునాగారం, ములుగు అటవీ ప్రాంతాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో పకడ్బందీగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల సరిహద్దులో మొత్తం 24 డైనమిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టుల్లో అమర్చిన సీసీ కెమెరాల ద్వారా జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు, డీజీపీ, ఎన్నికల అధికారులు పర్యవేక్షించే వీలు కల్పించారు. ఇప్పటి వరకు తనిఖీల ద్వారా రూ.4.48 కోట్ల మేరకు నగదు, ఆభరణాలను సీజ్ చేశారు. సరైన ఆధారాలు చూపించిన వారికి రూ.2.98 కోట్ల మేరకు తిరిగి అందజేశారు. గత ఎన్నికల్లో సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అల్లర్లు, ఘర్షణలకు పాల్పడిన కేసుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధి 7,798 మంది పాత నేరస్తులు, రౌడీషీటర్లు, స్మగ్లర్లు, అనుమానితులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇందులో వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 3,485 మంది ఉన్నారు. లైసెన్స్‌లు పొంది ఆయుధాలను వినియోగిస్తున్న 208 మంది నుంచి ఎన్నికల నేపథ్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన అభ్యర్థులు, వారి అనుచరులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) కింద ఉమ్మడి జిల్లాలో 79 నోటీసులు జారీ చేశారు.

నేటితో నామినేషన్లకు తెర

వచ్చే నెల 3 వరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కోడ్ అమలులో ఉంటుంది. నామినేషన్ల ఘట్టం నేటితో ముగియనుంది. నామినేషన్ల ప్రక్రియ మొదటి నుంచి కూడా కోడ్ ఉల్లంఘనలకు అవకాశం లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేసిన అధికారులు.. ఉపసంహరణలు ముగిసే వరకు కూడా కొనసాగించనున్నారు. ఈమేరకు ఎన్నికల నియమావళిని తూ.చ. తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్న అధికారులు మరింత కఠినతరం చేయనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సాధారణ, శాంతి భద్రతల, వ్యయ పరిశీలకులు శుక్రవారం నుంచి రంగంలోకి దిగనున్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్ అధికారులు కావడం గమనార్హం. జిల్లా ఎన్నికల అధికారితో పాటు సహాయ రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు కూడా పని చేస్తున్నాయి. అభ్యర్థుల పర్యటనలు, ప్రచార కార్యక్రమాలను వెంబడిస్తున్న నిఘా బృందాలు ప్రతీది రికార్డు చేస్తున్నాయి. ప్రచారంలో భాగంగా మంత్రులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొనే ప్రతీ కార్యక్రమాన్ని వీడియో చిత్రీకరిస్తున్నారు. నిబంధనల మేరకు సమావేశాలు జరుగుతున్నాయో లేదో అనే దృష్టిని సారిస్తున్నారు. ప్రభుత్వ భవనాలు, గెస్టుహౌజ్‌లను పార్టీ నేతలు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకుండా కట్టడి చేశారు.

చట్టం దృష్టిలో అందరూ సమానులే

- న్యాయమూర్తులు రాధాదేవి, కృష్ణమూర్తి
- ఘనంగా జాతీయ న్యాయ సేవా దినోత్సవం



ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

వరంగల్ లీగల్: చట్టం దృష్టిలో అందరూ సమానులే అని వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు కె.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయసేవాధికార సంస్థల కార్యదర్శులు ఉపేందర్‌రావు, శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి కాళోజీ సెంటర్ వరకు న్యాయమూర్తులు జెండా ఊపి భారీ ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయ సహాయం కోసం కక్షిదారులు న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి సహాయం పొందొచ్చని సూచించారు. న్యాయ సేవా సంస్థలు సాధించిన విజయాలు, పేదలకు, వృద్ధులకు, మహిళలకు, మానసిక దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. న్యాయమూర్తి వై.సత్యేంద్ర, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు, ఏసీపీ భోజరాజు, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, సుజాత, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ.ఆనంద్ మోహన్, వై.శ్యామ్‌సుందర్‌రెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధిక్యం.. అత్యల్పం
- పోటీలో నువ్వా..? నేనా..?
- అసెంబ్లీ ఎన్నికల్లో రసవత్తర పోరు

అరూరికి కారు కూడా లేదు.. పెద్ది ఆస్తి రూ.కోటే
- వివరాలు IIలో▸

నియోజకవర్గాల వారీగా దాఖలైన నామినేషన్ల వివరాలు (తేదీ : 09-11-2023 వరకు)

నియోజకవర్గం	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
వరంగల్ తూర్పు	01	1	02	23
వరంగల్ పశ్చిమ	-	06	03	19
జనగామ	01	01	1	12
పాలకుర్తి	03	01	02	11
స్టేషన్‌ఘన్‌పూర్	01	02	01	12
జేఎస్.భూపాలపల్లి	01	01	01	12
ములుగు	-	02	01	05
నర్సంపేట	02	02	03	12
వర్ధన్నపేట	01	02	02	12
పరకాల	02	01	02	16
మహబూబాబాద్	01	01	01	11
డోర్నకల్	01	-	01	10



ఆటల్లో రెండో స్థానంలో నిలిస్తే రజిత పథకం దక్కుతుంది. కానీ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిస్తే ఇక తెరమరుగే..

– రిచర్డ్ నిక్సన్.

జంగ్ తెలంగాణ

బ్యాంకు వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ?



డోర్నకల్: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలానికి చెందిన కొంతమంది వ్యక్తిగత ఖాతాల్లో పెద్ద మొత్తంలో నగదు జమ అయినట్లు జరిగిన ప్రచారం స్థానికంగా కలకలం రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తుల ఖాతాల్లో హైదరాబాద్‌లోని ఓ సంస్థ అకౌంట్ నుంచి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు జమ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రచార మాధ్యమాల పేరుతో తిరిగేవారితో పాటు ఓ పార్టీ కార్యకర్తల ఖాతాలో డబ్బు జమ అయినట్లు తెలుస్తోంది. దీనిపై డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావును వివరణ కోరగా బొడ్రాయి తండాకు చెందిన రామ్మూర్తినాయక్ అనే వ్యక్తి ఖాతాలో రూ.7 లక్షలు జమ అయినట్లు గుర్తించామని, దీనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. కొంతమంది వ్యక్తుల బ్యాంకు ఖాతాలపై నిఘా పెట్టినట్లు చెప్పారు.

నాడు ఆర్టీసీ బస్సుల్లో నేతలకు ప్రత్యేక సీట్లు..

నాటి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు విధిగా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించేవారు. వారి కోసం ప్రతీ బస్సులో **ముందు వరుసలో సీట్లు రిజర్వ్ చేస్తూ రెడ్ ఇంక్‌తో రాసేవారు.** ప్రజాప్రతినిధులు ఎవరూ ప్రయాణం చేయనప్పుడు మాత్రమే ఆ సీట్లలో ఇతర ప్రయాణికులు కూర్చోవడానికి అవకాశం ఉండేది. అయితే ప్రస్తుతం మొదటిసారి ప్రజాప్రతినిధిగా ఎన్నికైన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఏసీ కార్లలో ఎంచక్కా ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎక్కడా కనిపించదు. ఫలితంగా ఆర్టీసీ బస్సుల్లో వారికి సీట్లు కేటాయించడం నిలిపివేశారు.

–కాజీపేట





ఈ ముచ్చటెరుగుదురా..?

పలకరింపులు.. కుశల ప్రశ్నలు



ఓటర్లకు అభ్యర్థుల వినమ్ర దండాలు
- ఎన్నికల వేళ మారిన మర్యాద!
- తమ్మీ.. అన్నా అంటూ ఆత్మీయ పిలుపు
- బాగున్నారా అంటూ యోగక్షేమాలు తెలుసుకుంటున్న నేతలు

కాజీపేట : అధికారంలో ఉన్నన్నాళ్లు పలకరించినా చూడని నేతలు ప్రస్తుతం ఎక్కడా లేని మర్యాద ప్రదర్శిస్తున్నారు. వినమ్రంగా తమ్మీ, అన్నా, అక్కా అంటూ ఆప్యాయత, పలకరింపులు, కుశల ప్రశ్నలతో ముందుకు సాగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తున్న అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ప్రజల యోగక్షేమాలు ఆరా తీస్తూ వారితో కలిసిపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఉదయం నుంచి చౌరస్తాల వద్ద జనాలతో మాటమంతీ నిర్వహిస్తూ తమ పార్టీ గొప్పతనాన్ని వివరిస్తున్నారు. అలాగే, ఎవరైనా మృతి చెందినట్టు తెలిస్తే చాలు.. తెల్లవారే వరకు వాలిపోతున్నారు. ఇక మండల స్థాయి నేతలైతే కార్యకర్తలను అందుబాటులో ఉంచుతూ భారీ ర్యాలీలు చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను తమ పార్టీ వైపు తిప్పుకునేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన నేతలపై వ్యతిరేక భావం పడకుండా పకడ్బందీగా ముందుకు సాగుతున్నారు.

రెడ్డి చికెన్ సెంటర్
కిషన్‌పుర, హన్మకొండ
హోల్‌సేల్ రేటు - 98/-
బ్రాయిలర్ చికెన్ రేటు - 170/-
స్కిన్‌లెస్ చికెన్ రేటు - 200/-
Cell: 9989299661

WANTED
- ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ (Exp) (M/F/రిటైర్డ్ పర్సన్స్)
- అకౌంటెంట్ (Exp) (M/F)
- సివిల్ ఇంజనీర్స్ (Exp) (Male)
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) 2 వీలర్ must
- కంప్యూటర్ ఆపరేటర్ (Exp) (F)
- వాచ్‌మెన్/స్వీపర్ (భార్యభర్తలు) (జీతం+వసతి)

సంప్ర: 10am to 5pm only
సంప్ర: సుష్మిత మార్కెటింగ్
ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర, Domino's పిజ్జా వెనుక, సుబేదారి, హన్మకొండ.
సెల్: 7799007776, 9346997259

ఆధిక్యం.. అత్యల్పం

- పోటీలో నువ్వా..? నేనా..?
- అసెంబ్లీ ఎన్నికల్లో రసవత్తర పోరు
- స్వల్ప మెజారిటీతోనే పలువురి విజయం

హన్మకొండ: ఎన్నికల్లో ఒక్కోసారి అద్భుత, ఆశ్చర్యకర విజయాలు చోటు చేసుకుంటాయి. పోటాపోటీగా ఎన్నికలు జరిగిన సందర్భాల్లో ఊహించని పరిణామాలు, ఫలితాలు చోటు చేసుకుంటాయి. గెలుపు, ఓటములు సహజమే అయినా దోబూచులాడుతూ వచ్చిన ఫలితం అభ్యర్థులను కొద్ది సేపు తేరుకోకుండా చేస్తాయి. ఇలాంటి ఫలితాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ చోటుచేసుకున్నాయి. అత్యల్ప మెజారిటీ విజయాలు నమోదయ్యాయి. అలా నరాలు తెగే ఉత్కంఠ పోరులో గెలుపొందిన ఎమ్మెల్యేలు వీరే..

- 1962లో జనగామ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గోక రామలింగం 41 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. గోక రామలింగానికి 16,361 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి సీపీఐ అభ్యర్థి కె.రాఘవులుకు 16,347 ఓట్లు వచ్చాయి.
- 1978లో పరకాల నుంచి జనసంఘ్ అభ్యర్థిగా పోటీ చేసిన చందుపట్ల జంగా రెడ్డి 582 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. చందుపట్ల జంగా రెడ్డికి 26,457 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి పింగిళి ధర్మా రెడ్డికి 25,875 ఓట్లు పోలయ్యాయి.
- 1994లో నర్సంపేట నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రేవూరి ప్రకాశ్ రెడ్డి 87 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రేవూరి ప్రకాశ్ రెడ్డికి 41,344 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి అప్పటి వరకు ఆరు సార్లు వరుస విజయాలు సాధించిన ఎంసీపీఐ అభ్యర్థి మద్దికాయల ఓంకార్‌కు 41,257 ఓట్లు వచ్చాయి.
- 1983లో గోక రామస్వామి స్టేషన్ ఘనపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 196 ఓట్ల మెజారిటీతో గెలిచారు. గోక రామస్వామికి 23,970 ఓట్లు పోలవగా సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి పీ.ఎస్.రావుకు 23,196 ఓట్లు వచ్చాయి.
- 1999లో శాయంపేట నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొండా సురేఖ 571 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కొండా సురేఖకు 43,384 ఓట్లు పోల్ కాగా సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన దేవు సాంబయ్యకు 42,813 ఓట్ల వచ్చాయి.
- 2009లో జరిగిన ఎన్నికల్లో జనగామ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నాల లక్ష్మయ్య 236 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పొన్నాల లక్ష్మయ్యకు 61,218 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి 60,982 ఓట్లు వచ్చాయి.

మానుకోటలో రూ. 9.29 లక్షలు సీజ్



వివరాలు వెల్లడిస్తున్న టౌన్ సీఐ వై.సతీష్

మహబూబాబాద్ రూరల్ : మానుకోటలో టౌన్ పోలీసులు, ఎఫ్ఎస్టీ టీం బాధ్యులు గురువారం రూ. 9.29 లక్షలు నగదు సీజ్ చేశారు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి వద్ద ఆధారం లేని రూ. 9.29 లక్షల నగదు లభించగా స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని టౌన్ సీఐ వై.సతీష్ తెలిపారు. ఆ నగదును జిల్లా ఎన్నికల అధికారికి అప్పగిస్తామన్నారు.

ముల్కలపల్లిలో రూ. 3.02లక్షలు..

డోర్నకల్ : డోర్నకల్ మండలం ముల్కలపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు గురువారం రాత్రి ఆధారం లేకుండా తరలిస్తున్న రూ. 3.02 లక్షల నగదు పట్టుకున్నారు. గుంటూరు నుంచి కురవి వెళ్తున్న వాహనంలో తనిఖీ చేయగా రూ.3.02 లక్షలు లభించాయి. దీంతో స్వాధీనం చేసుకున్నారు.

కేఎంసీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం

- విచారణకు హాజరైన డాక్టర్ సైఫ్

ఎంజీఎం : కాకతీయ మెడికల్ కళాశాలో ర్యాగింగ్‌కు పాల్పడి మెడికో మృతికి కారణమైన సైఫ్ సంవత్సరం పాటు సస్పెండ్‌కు గురయ్యాడు. అనంతరం హైకోర్టు ఉత్తర్వులతో కళాశాలలో అనుమతి పొందాడు. అయితే ఆ ఘటను సంబంధించి సైఫ్ నుంచి వివరణ తీసుకోవాలనే హైకోర్టు ఆదేశాల మేరకు కేఎంసీలో గురువారం ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైఫ్ తన వివరణ ఇచ్చారు. అయితే ఈ విషయంపై న్యాయ సలహా అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని వెలువరుస్తామని ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ స్పష్టం చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ KUDA, GWMC అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్లు చింతగట్టు క్యాంప్ వద్ద తక్కువ ధరలలో అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. శ్రీనివాస్- 8978638094 [W-189199]

■ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు 121గ॥ ప్లాట్లు రూ॥ 2 లక్షలు యాదాద్రి గుడికి దగ్గర ఆలేరు *EMI* Ph: 8008091512 [H-793520]

SERVICES

■ వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార ప్రాపర్టీ కొరకు అతితక్కువ వడ్డీతో రుణాలు, సిబిల్ అవసరం లేదు. NPA కూడా ధరఖాస్తు. డాల్ఫిన్ ఫైనాన్స్, రాజన్ - 8437924006. [W-1220944]

■ హౌస్, ఫ్లాట్, వ్యవసాయ భూములు మార్టిగేజ్ చేసుకొని వారంలో అమౌంట్ ఇప్పించబడును. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వారికి ఆర్థిక సహాయం చేయబడును. సెల్: 7659010270, హన్మకొండ [WA-7244]

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టేకోవర్ అగ్రికల్చర్ ఏజెంట్ DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు ఖర్చులు. 9990752820. [T-203]

■ పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ, ల్యాండ్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతితక్కువ వడ్డీకి వారం రోజులలో రుణం ఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. Ph: 9505823875. [H-793381]

బ్యూటిషియన్ కోర్స్

■ హేర్ & బ్యూటీ Men/ Women అకాడమీ •Limited seats Hurryup •30% Discount on 1st Batch • More Details. Cell: 9390037203, 0870-7968988. [W-1229372]

BUSINESS OFFER

■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month. Contact : for more info: 9010592111 [H-193275]

WANTED

■ ANM, GNM & Staff. Nursing చేసినవారికి సింగపూర్, మలేషియా, పోలాండ్, సౌది అరేబియా, మొదలగు దేశాలలో జాబ్స్ కలవు. సంప్ర: 9014743326. [W-1220949]

■ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12000/- - 15000/- 8 గం॥ - 12 గం॥ కలవు. సెల్: 9000463426. [W-1220865]

■ సేల్స్ రిప్రజంటీవ్స్ కావలెను: శ్రీకృష్ణ చపాతి మేకింగ్ సర్వీస్ నందు పనిచేయుటకై కావలెను. నెలకి 4000/- జీతం, అదనంగా ఒక చపాతి ఆర్డర్‌పై కమీషన్ ఇవ్వడం జరుగుతుంది. 9000967965 [W-189198]

■ యువరాజ్ కిరాణంలో పని చేయుటకు కిరాణంలో 3 సం॥ చేసిన అనుభవం గల యువతీ, యువకుడు కా॥. ఆకర్షణీయమైన జీతం. వరంగల్ లోకల్ వారికి మాత్రమే. సంప్ర: అండర్‌బ్రిడ్జ్ దగ్గర, వరంగల్. 9490133696 [W-1220936]

■ S.S.S బ్రాంచి ఆఫీస్ Hyd, వరంగల్‌లలో వర్క్ చేయుటకు సూ॥వైజర్స్(4), లేడి రిసెప్షనిస్ట్(4), హౌస్ కీపింగ్(స్త్రీ/పు), హెల్పర్స్, గార్డ్స్ కావలెను. జీ: 13,500 to 22,500/-. Q: 7th-Degree. 9493573799. [W-1220946]

■ మీ ఇంటివద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221866]

■ మా ఆఫీసు న్యూ బ్రాంచ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ ఫుల్‌టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సెల్: 9177736926. [G-801043]

■ రామకృష్ణ గ్రూపు, (TS No.1) HYD, VJA, శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. TS & AP అంతటా వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52838, 82474 49036. [B-1206468]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9640400073. [H-189349]

WANTED TEACHERS

■ Wanted Junior Lecturers (Phy/Che), Field Executive Officer (12 Months. Attractive Salary), Warden (Female). Cont: Suvidyaa Junior College, Nakkalagutta, Hanamkonda. Cell: 8885599155, 166 [W-1229483]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ : 9010144453
వరంగల్ : 9705748198
నర్సంపేట : 9010144453
జనగామ : 9951602871
మహబూబాబాద్ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్ భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అరూరికి కారు కూడా లేదు.. పెద్ది ఆస్తి రూ.కోటే..

అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్లతోపాటు అభ్యర్థులు వారితోపాటు కుటుంబ సభ్యుల ఆస్తులు, అప్పులు, ఆదాయాల వివరాల అఫిడవిట్లు సమర్పిస్తున్నారు. గురువారం సమర్పించిన అఫిడవిట్లలో పలువురు అభ్యర్థుల వివరాలను పరిశీలిస్తే కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు సొంత వాహనం లేదని పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆస్తి రూ.కోటి మాత్రమేనని వెల్లడించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి హైదరాబాద్‌లో మూడు చోట్ల ఎకరా చొప్పున భూమి ఉందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఆస్తులు..



భూపాలపల్లి అర్బన్: బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి చేతిలో ఉన్న నగదు రూ.9.45 లక్షలు. వివిధ బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ. 1.05 కోట్లు, బంగారం 20 గ్రాములు. టయోటా వాహనం, టాటా ట్యాంకర్, టయోటా క్రూయిజర్ ఉంది.

స్థిరాస్తులు: హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో ఎకరం, బాచుపల్లిలో ఎకరం, పటాన్ చెరువు సమీపంలోని సుల్తాన్‌పూర్‌లో ఎకరం భూమి ఉంది. వీటి విలువ రూ.5.60 కోట్లు. ఇండియన్ ఆయిల్ కంపెనీ (ఐవోసీఎల్)లో పెట్టుబడులు రూ.50. 20 లక్షలు. అప్పులు రూ.1.84 కోట్లు ఉన్నాయి. హనుమకొండలోని కాకాజీ కాలనీలో ఒక ఇల్లు, విద్యారణ్యపురిలో మరో ఇల్లు, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఒక ఇల్లు, మొత్తం మూడు ఇళ్ల ఉన్నాయి. వీటి విలువ రూ.34.39 కోట్లు. ఎలాంటి కేసులు లేవు.

సతీమణి గండ్ర జ్యోతి వద్ద..

చేతిలో రూ.8.50లక్షల నగదు, రూ. 1.64 కోట్ల చరస్తులు ఉన్నాయి. టయోటా వాహనం, బంగారం 900 గ్రాములు ఉంది. గీసుగొండ మండలం వసంతాపూర్‌లో 14.10 ఎకరాలు (విలువ రూ. 10.42 లక్షలు), వసంతాపూర్‌లో డిపెండెంట్ల పేరుతో 10 ఎకరాలు (విలువ 10.10 లక్షలు), బ్యాంకు రుణాలు రూ. 3.15 కోట్లు ఉన్నాయి. ఎలాంటి కేసులు లేవు.

బీజేపీ మానుకోట అభ్యర్థి హుస్సేన్ నాయక్..



మహబూబాబాద్: బీజేపీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్ ఆస్తుల విలువ రూ 9. 22 కోట్లు. అప్పులు 71.37 లక్షలు.

వారసత్వ ఆస్తుల విలువ: రూ. 3 లక్షలు

బ్యాంకు ఖాతా వివరాలు : హుస్సేన్ నాయక్‌కు నాలుగు ఖాతాలు ఉండగా వాటిలో రూ 7,92,783, తన భార్య పేరున 2 ఖాతాలు ఉన్నాయి. వాటిలో రూ. 1,53,378 నగదు ఉంది.

పాలసీలు: హుస్సేన్ నాయక్ పేరున రూ. 6,22,755 విలువైన రెండు ఎల్ఐసీ పాలసీలు, తన భార్యపేరున రూ 4,10,453 విలువైన రెండు పాలసీలు ఉన్నాయి. హుస్సేన్ నాయక్ వద్ద చర ఆస్తులు రూ.1,72,000, తన భార్య వద్ద రూ. 69,000 వేలు ఉన్నాయి.

వాహనాలు : హుస్సేన్ నాయక్ పేరున ఒకటి ఉంది

భూములు : హుస్సేన్ నాయక్ పేరున 24.37 ఎకరాలు, తన భార్య పేరున 11 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. తన పేరున 3, తన భార్య పేరున 3 పాట్లు ఉన్నాయి. తన పేరున 2, తన భార్య పేరున ఒక రెసిడెన్షియల్ ఇళ్లు ఉన్నాయి. .

బంగారం : హుస్సేన్‌నాయక్ పేరున 70గ్రాములు, తన భార్యపేరున రూ.13,50,000 విలువైన బంగారం ఉంది.

కేసులు: హుస్సేన్ నాయక్‌పై ఇప్పటి వరకు మూడు పోలీసులు కేసులు నమోదయ్యాయి.

కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి..



జనగామ : కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఆయన భార్య అరుణ పేరిట రూ.83.28 కోట్లు ఉన్నాయి. రూ.70.93 కోట్ల స్థిరాస్తులు, రూ.12.35 కోట్లు చరాస్తులు ఉన్నాయి. కొమ్మూరి భార్య పేరిట రూ.11 కోట్లు ఉన్నాయి. కొమ్మూరి పేరిట బ్యాంకు రుణం రూ.2.97 కోట్లు ఉంది. ప్రతాప్‌రెడ్డి ఆదాయం ఏడాదికి రూ.1.48 కోట్లు. ఐదు పోలీసు కేసులు నమోదయ్యాయి.

అరూరి రమేష్‌కు కారు కూడా లేదట ..



వర్ధన్నపేట: బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేష్ వద్ద నగదు రూ. 1.8 లక్షలు, బ్యాంకుల్లో రూ.40.6 లక్షలు, రూ.3లక్షల విలువైన బంగారం మొత్తం రూ.44.86 లక్షల చర ఆస్తులు ఉన్నాయి. అలాగే వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 12.23 కోట్లు ఉన్నాయి. అదేవిధంగా రమేష్ భార్య కవిత కుమారి పేర రూ. 2లక్షల నగదు, రెండు బ్యాంకుల్లో రూ. 6.1 లక్షలు, సాయిదత్త ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.4.26 కోట్ల విలువైన షేర్లు, ట్రాక్టర్, సాయిల్ కాంపాక్టర్, రెండు ఎక్సావేటర్లు, ఐచర్ ప్రో వాహనాలతో పాటు రూ.15 లక్షల విలువైన బంగారం ఉంది. మొత్తం రూ.5.49 కోట్ల చర ఆస్తులు, రూ. 11.01 కోట్ల వ్యవసాయ, వ్యవసాయేతర స్థిర ఆస్తులు ఉన్నాయి. కవిత కుమారి పేర రూ. 59.87 లక్షల అప్పు ఉంది. 2018లో ఎన్నికలకు సంబంధించి తనపై ఒక్క పోలీసు కేసు ఉన్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి తెలిపారు. కాగా, తన పేర ఎలాంటి వాహనాలు, అప్పు లేదని రమేష్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ నర్సంపేట అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ..



ఆస్తులు : రూ.11 కోట్ల 66 లక్షల 50 వేలు

బ్యాంకు రుణాలు : రూ. 3.50 కోట్లు

భార్య శాలిని ఆస్తులు : రూ.3 కోట్ల 41 లక్షల 50 వేలు

బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి 'పెద్ది' పేదనట..




ఆస్తులు : రూ.1.19 కోట్లు

భార్య పెద్ది స్వప్న ఆస్తులు : రూ.23.92 లక్షలు

బ్యాంకు రుణాలు : రూ. 11 లక్షలు

బీజేపీ జనగామ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి..



జనగామ రూరల్: బీజేపీ జనగామ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి వద్ద రూ. 50.73 లక్షలు ఉన్నాయి. (బ్యాంక్ డిపాజిట్, వాహనాలు, బ్యాంక్ నగదు, తదితర చరాస్తులు) భార్య అనిత పేరుమీద రూ. 20. 85 లక్షలు ఉన్నాయి. జనగామలో పట్టణంలో వంశపార్యపరంగా వచ్చిన 20.01 ఎకరాల భూమి ఉంది (స్థిరాస్తి). దీని విలువ ప్రస్తుతం రూ. 10 కోట్లు ఉంటుంది. జనగామ, హైదరాబాద్‌లో నివాస స్థలాలు ఉన్నాయి. వీటి విలువ రూ, 5.75 కోట్లు. భార్య పేరిట రూ. 3. 40 కోట్లు.

అప్పులు: వివిధ బ్యాంకుల ద్వారా రూ. 3. 25 కోట్లు ఉన్నాయి.తన భార్య పేరు మీద రూ. 3. 52 కోట్లు ఉంది. 3 పోలీసు కేసులు నమోదయ్యాయి.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబురాయ

మహబూబాబాద్ : ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బాబురాయ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్ పనితీరున జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు. అనంతరం బాబురాయ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లా యంత్రాంగం, పోలీసులు సమన్వయంతో పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పుష్‌పుల్ రైళ్ల సర్వీస్‌లు రద్దు

- ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు..

కాజీపేట రూరల్ : కాజీపేట సబ్ డివిజన్ పరిధిలో పలు రైల్వే అభివృద్ధి పనులతో పాటు సిగ్నల్ వ్యవస్థ ఆధునికీకరణతో పలు మార్గాల్లో ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లతో పాటు పుష్‌పుల్ రైళ్ల సర్వీస్‌లను కూడా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు గురువారం రాత్రి తెలిపారు. కాజీపేట-బల్లార్షా (17035) రామగిరి ప్యాసింజర్ ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు, బల్లార్షా-కాజీపేట (17036) ప్యాసింజర్ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు వారు తెలిపారు.

పుష్‌పుల్ రైళ్ల సర్వీస్‌ల రద్దు పొడిగింపు

కాజీపేట సబ్ డివిజన్ పరిధిలో పలు రైల్వే అభివృద్ధి పనులతో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు రద్దు చేశారు. సికింద్రాబాద్-వరంగల్ (07462), వరంగల్-సికింద్రాబాద్ (07463), కాజీపేట-డోర్నకల్ (07753), డోర్నకల్-కాజీపేట (07754) పుష్‌పుల్ రైళ్ల సర్వీస్‌ల రద్దును ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

బస్సు, టాటా ఏస్ వాహనం ఢీ

- అక్కడికక్కడే టాటా ఏస్ డ్రైవర్ దుర్మరణం
- బస్సులోని ముగ్గురు ప్రయాణికులకు గాయాలు



నాగరాజు మృతదేహం

కురవి: ఆర్టీసీ బస్సు, టాటా ఏస్ వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో టాటా ఏస్ వాహన డ్రైవర్ రాపోలు నాగరాజు(35) అక్కడికక్కడే దుర్మరణం చెందగా, ఆర్టీసీ బస్సులోని ముగ్గురు ప్రయాణికులు, కండక్టర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కాంపల్లి శివారులో జరిగింది. సీరోలు ఎస్సై రమాదేవి కథనం ప్రకారం మహబూబాబాద్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు మహబూబాబాద్ నుంచి ఖమ్మం వైపునకు వెళ్తోంది. ఖమ్మం నుంచి కాపర్‌వైర్ లోడ్‌తో వస్తున్న టాటా(వింట్రా) వాహనం.. కాంపల్లి శివారులో ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో నర్సంపేటకు చెందిన టాటా ఏస్ వాహన డ్రైవర్ రాపోలు నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే, బస్సులో ప్రయాణిస్తున్న బొల్లెబోయిన ఉపేందర్, ఎస్‌కే అరీఫా, కంచనపల్లి వీరన్న, కండక్టర్ రమాదేవికి గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను మహబూబాబాద్‌లోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాదేవి తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి ..

తొర్రూరు రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం మండల పరిధిలో జరిగింది. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురానికి చెందిన ముద్రబోయిన యాకయ్య(55) కిరాణం నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సామగ్రి కోసం తొర్రూరుకు వచ్చి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వెలికట్ట శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య భారతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా, పాలకుర్తిలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొన్న కాంగ్రెస్ సభకు వెళ్లిన వారే ఢీకొట్టారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు.

పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక..

- విద్యార్థిని ఆత్మహత్య



వర్ష (ఫైల్)

హసన్‌పర్తి: పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక ఓ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన హసన్‌పర్తి మండల కేంద్రంలో జరిగింది. సీఐ గోపీ కథనం ప్రకారం హసన్‌పర్తికి చెందిన బిగుళ్ల అశోక్ కూతురు వర్ష (21) నగరంలోని చైతన్య కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతోంది.అయితే తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూడడం ప్రారంభించారు. ఇప్పుడే తనకు పెళ్లి వద్దని నిరాకరించింది. ఈ క్రమంలో బుధవారం తల్లిదండ్రులు బయటకు వెళ్లగా వర్ష ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన చుట్టుపక్కల వారు వర్షను చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించగా చికిత్సపొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందింది. కాగా, పెళ్లి సంబంధాలు చూస్తున్నారని మానసిక వేదనకు గురై వర్ష ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి గురువారం ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు.

రైలుకు, ప్లాట్‌ఫాం మధ్యలో పడిన వ్యక్తి

- తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

కాశిబుగ్గ: కదులుతున్న రైలు ఎక్కుతుండగా ఓ వ్యక్తి ప్రమాదానికి గురైన ఘటన వరంగల్ రైల్వే స్టేషన్‌లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రం పాలక్కడ్‌లో ఇమామ్‌గా పనిచేస్తున్న మహమ్మద్ ఏజహర్ (34).. తన భార్య షాజహాన్‌తో కలిసి పాట్నా నుంచి పాలక్కడ్ జంక్షన్‌కు వెళ్లే ఎర్నాకులం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరారు. రైలు బుధవారం రాత్రి 11.45 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్‌ఫాంకు చేరుకుంది. పనిమీద బయటకు దిగిన ఏజహర్.. రైలు కదులుతుండగా ఎక్కబోయాడు. దీంతో ప్రమాదవశాత్తు జారి రైలు, ప్లాట్‌ఫాం మధ్యలో పడిపోయాడు. అది గమనించిన ప్రయాణికులు రైలును ఆపారు. అప్పటికే ఏజహర్ కుడి చేయిపై నుంచి రైలు వెళ్లడంతో చేయి తెగి తెగింది. ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు ఏజహర్‌ను 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో క్షతగాత్రుడి చేయి విరిగిందని, ప్రాణపాయం తప్పిందని సీఐ తెలిపారు.

ఫ్యాషన్





పట్టుబట్టలతోనే కాదు మనవైన సంప్రదాయ దుస్తులతోనూ వెలిగిపోవచ్చు.
మోడ్రన్ షేర్వాణీలను ధోతీ ప్యాంట్లతో మ్యాచ్ చేయచ్చు.
పర్యావరణ అనుకూలమైన డ్రెస్సులను ఎంచుకోవచ్చు.
పాత కాలం నాటి ప్రింట్లు, హ్యాండ్‌మేడ్ డిజైన్స్‌కి ప్రాధాన్యం ఇవ్వచ్చు.
ఎవర్‌గ్రీన్ లుక్‌తో రాబోయే రోజులను
ప్రకాశవంతంగా మార్చడానికి ఈ దీపావళి నుంచే మొదలుపెట్టవచ్చు.
పండగ రోజున దీపాలనే కాదు
సరికొత్త ట్రెండ్‌తో వార్డ్ రోబ్‌లను కూడా వెలిగించవచ్చు.
ప్రతి వేడుకలోనూ మెరిసిపోవచ్చు.

వార్డ్ రోబ్‌లకూ వెలుగులు



నియో-సంప్రదాయం

పాతకాలం నాటి కుర్తాలు, షేర్వాణీలు ఇప్పుడు కొత్తగా రూపాంతరం చెందాయి. ఈ దీపావళికి ఇవి ఎంతో అందంగా ఉంటాయి. అలాగే, లేయర్డ్ షేర్వాణీలు, ధోతీ ప్యాంట్‌లను ధరించవచ్చు. వీటిని మోడర్న్ డిజైన్, ఓల్డ్ ట్రెడిషన్‌తో మిళితం చేయచ్చు. ఈ మిక్స్ అండ్ మ్యాచ్ వల్ల సొగసైన రూపాన్ని పొందవచ్చు. ఇక నియాన్ కలర్స్ ఇప్పుడు ట్రెండ్‌లో ఉన్నాయి. వీటిలో బ్లూ, రెడ్, గ్రీన్, ఎల్లో కలర్స్ చాలా ప్రకాశవంతంగా ఉంటాయి. ఇవి సాధారణ రంగుల నుండి కాంతివంతంగా కనిపిస్తాయి.

పర్యావరణ అనుకూలం

సరైన అవగాహనతో ఫ్యాషన్ పర్యావరణ అనుకూల బట్టల వైపు మొగ్గు చూపుతోంది. సేంద్రియ పత్తి, వెదురు, జనపనార బట్టలు స్థిరంగా ఉండటమే కాకుండా మట్టి సొబగులను కూడా వెదజల్లుతాయి. సురయ్యా, ఇతర ప్రముఖ బ్రాండ్‌లు ఈ ట్రెండ్‌లో ముందంజలో ఉన్నాయి.



పేస్టల్స్ పెరుగుదల

దీపావళి ప్రకాశవంతమైన రంగులకు పర్యాయపదంగా ఉన్నప్పటికీ, లావెండర్, మింట్, బేబీ పింక్ పేస్టెల్ కలర్స్ పండుగ కళను పెంచుతాయి. ఈ రంగులు ప్రశాంతతతోపాటు రిచ్‌నెస్‌ను కళ్లకు కడతాయి.

డిజిటల్ ప్రింట్లు సాంప్రదాయ మూలాంశాలు

సాంకేతికత మన జీవితంలోని ప్రతి రంగాన్నీ ప్రభావితం చేస్తున్నప్పుడు ఫ్యాషన్‌ను మాత్రం ఎందుకు వదిలివేయాలి... అందుకే, లోటస్ లేదా పీకాక్ ఫెదర్స్‌తో కూడిన భారతీయ సంప్రదాయ మూలాంశాలను ప్రదర్శించే డిజిటల్ ప్రింట్లు గొప్పగా కనిపిస్తున్నాయి. ఈ ప్రింట్లు, డిజైన్లు సంప్రదాయానికి ఆధునిక టచ్‌ను అందిస్తున్నాయి.

పాతకాలపు డిజైన్ల పునరుద్ధరణ

బనారసీ సిల్క్స్, చికంకారి ఎంబ్రాయిడరీ, బంధని వంటి పాతకాలపు వస్త్రాల ఆకర్షణ మళ్లీ మళ్లీ ఆకట్టుకుంటుంది. డిజైనర్లు ఈ సంప్రదాయ వస్త్రాలను ఆధునిక దుస్తులలో డిజైన్ చేస్తున్నారు. మనదైన గొప్ప వారసత్వాన్ని దేశీయ కళాకారులు కాపాడుతున్నారు.

చేతితో తయారు చేసిన పాదరక్షలు

పాదరక్షల్లో మన దేశీయ హస్తకళా నైపుణ్యం తనదైన ముద్ర వేస్తోంది. జూతీలు, కొల్హాపురీ, ఎంబ్రాయిడరీ ఇతర అలంకారాలతో చేతితో తయారు చేసిన పాదరక్షలలో దేనిని ఎంపిక చేసుకున్నా పండగ కళ కనిపిస్తుంది. ఇవి కళాకారుల నైపుణ్యానికి నిదర్శనంగా ఉండటమే కాకుండా, వేడుకలో ప్రత్యేకమైన టచ్‌ను అందిస్తాయి.





సమాజానికి మంచి ఆహారాన్నివ్వాలనుకుంది.
ఖాద్యమ్... పేరుతో తినదగిన ఆహారాన్నిస్తోంది.
'వరల్డ్ ఫుడ్ ఇండియా'లోనూ నిరూపించుకుంది.
దేశ రక్షణ కోసం కొండల్లో గుట్టల్లో డ్యూటీ చేసే
సైన్యానికి మంచి ఆహారాన్నిచ్చే బాధ్యత చేపట్టింది.
ఈ సందర్భంగా కట్టెకోల మాధవి విజయగాథ.

జై జవాన్‌కు టిఫిన్ బాక్స్

రక్షణరంగంలో విధులు నిర్వర్తించే వారి ఆహారం ఎలా ఉండాలో నిర్దేశించడానికి డీఎఫ్ఆర్ఎల్‌లో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం పని చేస్తూ ఉంటుంది. ఆ ప్రమాణాల మేరకు ఆహారం తయారు చేయడానికి అనుమతి సాధించారు ఓ తెలుగు మహిళ. ఈ అనుమతి సాధించడానికి ముందు ఆమె ఆహారం మీద అంతులేని పరిశోధన చేశారు. భూమిలో నాటే గింజ నుంచి పంట దిగుబడి, దినుసులను ప్రాసెస్ చేయడం, వండి చల్లార్చి డబ్బాల్లో ప్యాక్ చేయడం వరకు ప్రతిదీ ఒక చేతి మీదుగా నడిచినప్పుడే నిర్దేశించిన ప్రమాణాలను పాటించగలమని నమ్ముతారామె. సేంద్రియ పంట, వంటను ఈ నెల న్యూఢిల్లీలో జరిగిన 'వరల్డ్ ఫుడ్ ఇండియా' సదస్సులో ప్రదర్శించి మరోసారి నిరూపించారు. ఈ సందర్భంగా సాక్షితో తన అనుభవాలను పంచుకున్నారు హైదరాబాద్‌లో నివసిస్తున్న కట్టెకోల మాధవి.

రైతులు విచిత్రంగా చూశారు!

మాది సూర్యాపేట. నాన్న ఉద్యోగ రీత్యా నా చదువు మొత్తం హైదరాబాద్‌లోనే. నిజానికి నా చదువుకి, నేనెంచుకున్న ఈ రంగానికి సంబంధమే లేదు. బీఎస్సీ స్టాటిస్టిక్స్ చేసి కొంత కాలం టీచర్‌గా, ఆ తర్వాత బ్యాంకులో ఉద్యోగం చేశాను. మా వారు మైక్రో బయాలజీ చేసి హిమాలయ సంస్థలో ఉద్యోగం చేశారు. నెలలో ఇరవై రోజులు క్యాంపుల ఉద్యోగం ఆయనది. జీవితం ఇది కాదనిపించేది. మన జ్ఞానాన్ని సరిగ్గా ఒకదారిలో పెడితే గొప్ప లక్ష్యాలను సాధించవచ్చనిపించింది. సొంతంగా ఏదో ఒకటి చేయాలనే నిర్ణయానికి 2009లో వచ్చాం. నాలుగేళ్లపాటు సమాజం అవసరాలేమిటి, అందుబాటులో ఉన్న వనరులేమిటి అని అధ్యయనం చేశాం. సమాజంలో ఆరోగ్యకరమైన ఆహారం తప్ప అన్నీ ఉన్నాయని తెలిసింది. మేము 2014లో గ్రామాలకు వెళ్లి రైతులతో కొర్రలు పండిస్తారా అని అడిగినప్పుడు మమ్మల్ని వెర్రివాళ్లను చూసినట్లు చూశారు. కుగ్రామాలకు వెళ్లి మహిళలకు మా ఉద్దేశాన్ని వివరించాం. విత్తనాల నుంచి పంటకు అవసరమైన ఇన్‌పుట్స్ అన్నీ మేమే ఇస్తాం, మీరు పండించిన పంటను మేమే కొంటాం... అని భరోసా ఇచ్చాం. దాంతోపాటు వారు పండించే కంది పంట మధ్య చాళ్లలో చిరుధాన్యాలను పండించమని సూచించాం. ఒక కందిపంట సమయంలో చిరుధాన్యాలు మూడు పంటలు వస్తాయి. తమకు నష్టం ఏమీ ఉండదనే నమ్మకంతోపాటు మామీద విశ్వాసం కలిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, రాజస్థాన్, సిక్కిం రాష్ట్రాల్లో మొత్తం 1350 మంది మహిళారైతులు మాతో కలిశారు. గ్రౌండ్ వర్క్ చేసిన తర్వాత 2018లో కంపెనీ ఖాద్యమ్‌ని రిజిస్టర్ చేశాం. ఖాద్యమ్ అనే సంస్కృత పదానికి అర్థం తినదగినది అని. పంట నుంచి మా ప్రయోగాలు వంటకు విస్తరించాయి.

వండి చల్లబరుస్తాం!

ఇడ్లీ, సాంబార్, చట్నీ వంటి ఆహార పదార్థాలు యంత్రాల్లోనే తయారవుతాయి. ఉడికిన వెంటనే మైనస్ నలభై డిగ్రీల ఉష్ణోగ్రతకు తీసుకువెళ్లడంతో వాటిలో ఉండే తేమ హరించుకుపోతుంది. ఇలా తయారైన ఆహారం ప్యాకెట్‌లలో తొమ్మిది నెలల పాటు నిల్వ ఉంటుంది. వేడినీటిలో ముంచితే ఐదు నిమిషాల్లో ఇడ్లీ మెత్తగా మారుతుంది, సాంబార్, చట్నీలు కూడా అంతే. మేము కనుగొన్న విజయవంతమైన ఫార్ములా ఇది. పోహా నుంచి స్పగెట్టీ, పాస్తా వరకు ఒక ఇంట్లో అన్ని తరాల వారూ ఇష్టపడే రుచులన్నింటినీ ఇలాగే చేస్తున్నాం. మొదట్లో రెడీ టూ కుక్ ఉత్పత్తుల మీద దృష్టి పెట్టాం. రోజూ వండి బాక్సు పట్టుకెళ్లడం కుదరని రోజుల్లో రెడీ టూ ఈట్ విధానాన్ని అనుసరించాం. ఆఫీస్‌కి టిఫిన్ బాక్స్ తేలిగ్గా తీసుకెళ్లడానికి, ప్రయాణాల్లో తీసుకెళ్లడానికి మా ఉత్పత్తులు చాలా అనువుగా ఉంటాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే సైన్యం అవసరాలకు తగినట్లు ఆహారాన్ని తయారు చేయడం పెద్ద సవాల్ అనే చెప్పాలి. మైసూర్‌లో ఉన్న డీఎఫ్ఆర్ఎల్‌కి ఎన్నిసార్లు వెళ్లామో లెక్క పెట్టలేం. యాభైసార్లకు పైగా వెళ్లి ఉంటాం. విమాన టిక్కెట్ల ఖర్చే లక్షల్లో వచ్చింది. సైంటిస్టులు సూచించిన నియమావళి ప్రకారం తయారు చేయడం, శాంపుల్ తీసుకెళ్లి చూపించడం, వాళ్లు చెప్పిన సవరణలను రాసుకుని హైదరాబాద్ రావడం, మేడ్చల్ దగ్గర బండ మాదారంలో ఉన్న మా యూనిట్‌లో తయారు చేసి మళ్లీ పట్టుకెళ్లడం... ఇలా సాగింది. మా ప్రయోగాల గురించిన ప్రతి వివరాన్నీ నోట్స్ సమర్పించాం. జీవితంలో ఓ గొప్ప లక్ష్యాన్ని సాధించాలనుకున్నాం, ఆ ప్రయాణంలో మేము లక్ష్యాన్ని చేరేలోపు ఉద్యోగంలో సంపాదించుకున్న డబ్బు రెండు కోట్లకు పైగా ఖర్చయిపోయింది. ఏ దశలోనూ వెనుకడుగు వేయకుండా దీక్షగా ముందుకెళ్లడమే ఈ రోజు విజేతగా నిలిపింది. ఏ- ఐడియా వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్థికంగానూ, మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తున్నాయి. మా ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికల మీద పన్నెండు దేశాలకు చేరుతున్నాయి. ఢిల్లీలో ఈ నెల మూడు నుంచి ఐదు వరకు 'వరల్డ్ ఫుడ్ ఇండియా' సదస్సు జరిగింది. అందులో స్టాల్ పెట్టమని ప్రభుత్వం నుంచి ఆహ్వానం రావడమే ఈ ప్రయత్నంలో మేము గెలిచామని చెప్పడానికి ఉదాహరణ'' అని వివరించారు ఖాద్యమ్ కో ఫౌండర్ మాధవి.

వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో...



డీఎఫ్ఆర్ఎల్... డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ లాబొరేటరీ. కర్నాటక రాష్ట్రం మైసూర్‌లో ఉన్న ఈ సంస్థ డీఆర్‌డీవో (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)లో ఒక విభాగం. రక్షణ రంగంలో విధులు నిర్వర్తించే వారికి నిల్వ ఉండే ఆహారాన్ని సరఫరా చేస్తుంది. పర్వత ప్రాంతాలు, లోయలు, గడ్డకట్టే మంచులో ఉండే ఆర్మీ క్యాంపుల్లో విధులు నిర్వర్తించేవారికి తాజా ఆహారాన్ని అందించడం కొన్ని సందర్భాల్లో సాధ్యం కాదు. అలాంటి సమయాల్లో వారి ఆకలి తీర్చేది... ముందుగానే వండి, శీతలపరిచి డబ్బాల్లో నిల్వ చేసిన ఆహారమే. అలా నిల్వ చేసే ఆహారాన్ని తయారు చేయడం అత్యంత క్లిష్టమైన పని. ఆహారం నెలల కొద్దీ నిల్వ ఉండాలి. అందులో పోషకాలు లోపించకూడదు.

– వాకా మంజులారెడ్డి
ఫొటో : నోముల రాజేశ్ రెడ్డి

వంటిల్లు

వెచ్చటి వెలుగుల్లో తియ్యటి ఘుమఘుమలు

ఇల్లంతా దీపాల సందడి, టపాసుల వెలుగుల్లో చిన్నాపెద్దల చిరునవ్వులతో ఒకటే హడావుడి. స్వీట్లు చేయడానికి ఓపిక, సమయం రెండూ ఉండవు. అయినా పండగపూట మనింట్లో తయారైన తీపి రుచే వేరు. అందుకే సులభంగా చేసుకోదగిన తీపి ఘుమఘుమలతో వచ్చేసింది మనందరి వంటిల్లు....


గుడ్ పారే



కావలసినవి:
మైదా – రెండు కప్పులు; **నెయ్యి** – పావు కప్పు; **పాలు** – అరకప్పు; **బెల్లం** – కప్పు; **శొంఠి పొడి** – టీస్పూను; **నూనె** – డీప్‌ఫ్రైకి సరిపడా.

తయారీ: మైదాపిండిలో నెయ్యివేసి కలపాలి • తరువాత గోరువెచ్చని పాలుపోసి ముద్దలా కలిపి ఇరవై నిమిషాలు పక్కన పెట్టుకోవాలి • ఇరవై నిమిషాల తరువాత పిండిముద్దను రెండు భాగాలు చేయాలి • ఒక్కో భాగాన్నీ మందపాటి చపాతీలా వత్తుకుని అంగుళం పరిమాణంలో ముక్కలు చేయాలి • మిగతాపిండిని కూడా ఇదే విధంగా చేయాలి • ఇప్పుడు సలసల కాగుతోన్న నూనెలో ఈ ముక్కలను వేసి మీడియం మంట మీద వేయించాలి. రెండువైపులా గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారితే పారేలు రెడీ అయినట్లే, వెంటనే తీసేయాలి • బెల్లాన్ని గిన్నెలో వేసి పావుకప్పు నీళ్లుపోసి స్టవ్ మీద పెట్టాలి. మీడియం మంట మీద బెల్లం కరిగి సిరప్‌లా తయారయ్యేంతవరకు మరిగించాలి • అడుగు అంటకుండా తిప్పుతూనే ఉండాలి. సిరప్ తయారైన తరువాత శొంఠి పొడివేసి కలిపి దించేయాలి • వేయించి పెట్టుకున్న పారేలను సిరప్‌లో వేసి కలుపుతూనే ఉండాలి. ఇలా కలుపుతూ ఉండగానే మిశ్రమం మొత్తం చల్లబడి గుడ్ పారేలు అతుక్కోకుండా విడివిడిగా వస్తాయి. ఇప్పుడు తీసి ప్లేటులో వేసి సర్వ్‌చేసుకోవాలి • గాలి చొరబడని డబ్బాలో వేసి ఉంచితే నెలరోజులపాటు నిల్వ ఉంటాయి.

కాజు పిస్తా రోల్స్



కావలసినవి: **జీడిపప్పు** – ఒకటిన్నర కప్పులు; **పిస్తా పప్పు** – ఒకటిన్నర కప్పులు; **కండెన్స్‌డ్ మిల్క్** – ఒకటింబావు కప్పులు; **గ్రీన్ ఫుడ్ కలర్** – ఐదు చుక్కలు; **బటర్** – రెండు టేబుల్ స్పూన్లు; **పంచదార పొడి** – కప్పు; **యాలకులపొడి** – పావు టీస్పూను;

తయారీ: జీడిపప్పును దోరగా వేయించి, మెత్తగా గ్రైండ్ చేయాలి. • గ్రైండ్ అయిన తరువాత జల్లెడపట్టి పొడిని తీసుకోవాలి. •బాణలిలో వెన్న వేసి వేడెక్కనివ్వాలి. కరిగిన బటర్‌లో కండెన్స్‌డ్ మిల్క్ పోయాలి. • నిమిషం పాటు పాలను కలుపుతూ ఉండాలి. తరువాత జీడిపప్పు పొడి వేయాలి. • సన్నని మంటమీద తిప్పుతూ ఐదునిమిషాలు వేయించాలి. తరువాత దించేసి చల్లారనివ్వాలి. •చేతులకు కొద్దిగా నెయ్యి రాసుకుని జీడిపప్పు మిశ్రమాన్ని ముద్దలా కలిపి పెట్టుకోవాలి. • ఇప్పుడు పిస్తాపప్పుని దోరగా వేయించి మెత్తగా గ్రైండ్ చేయాలి. • గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని జల్లెడపట్టి మెత్తటి పొడిని తీసుకోవాలి. • పిస్తా పొడిలో పంచదార పొడి, యాలకుల పొడి, ఫుడ్ కలర్ కొద్దిగా వేడి నీళ్లు చల్లుకుంటూ ముద్దలా కలపాలి. • ఇప్పుడు జీడిపప్పు ముద్దను రెండు ముద్దలుగా చేసి, ఒక్కో ముద్దను మందపాటి చపాతీలా వత్తుకుని, కాస్త వెడల్పుగా ఉండేలా ముక్కలు కోయాలి. • పిస్తా ముద్దను చిన్న ఉండలుగా చేసి, వీటిని పొడవాటి రోల్స్‌లా చుట్టుకోవాలి. • జీడిపప్పు ముక్కపైన పిస్తా రోల్‌ను పెట్టి, జీడిపప్పు ముక్కను రోల్ చేయాలి. • పిండి ముద్దను మొత్తాన్ని ఇలా రోల్ చేసి, పైన కుంకుమ పువ్వు, సిల్వర్ పేపర్‌తో గార్నిష్ చేస్తే కాజుపిస్తా రోల్స్ రెడీ.

షీర్ పీరా

కావలసినవి: **పంచదార** – కప్పు; **పాలపొడి** – రెండు కప్పులు; **బాదం పలుకులు** – టేబుల్ స్పూను; **జీడిపప్పు పలుకులు** – టేబుల్ స్పూను; **పిస్తా పలుకులు** – టేబుల్ స్పూను; **కిస్‌మిస్** – టేబుల్ స్పూను; **యాలకులు** – నాలుగు; **నెయ్యి** – టేబుల్ స్పూను; **గార్నిష్ కోసం....** పిస్తా, బాదం, జీడిపప్పు పలుకులు – టేబుల్ స్పూను (పెద్దసైజువి).

తయారీ: డ్రైఫ్రూట్స్ పలుకులు సన్నగా పొడవుగా ఉండేలా తీసుకోవాలి • మందపాటి బాణలిలో పంచదార, కప్పు నీళ్లుపోసి మంటమీద పెట్టాలి • తీగపాకం వచ్చేంత వరకు మరిగించాలి • తీగపాకం వచ్చినప్పుడు సన్నమంటమీద ఉంచాలి • ఇప్పుడు పాలపొడిని కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా కలుపుతూ ఉండాలి • పాలపొడి దగ్గర పడేంత వరకు కలుపుతూనే ఉండాలి • దగ్గర పడుతున్నప్పుడు బాదం, జీడిపప్పు, పిస్తా పలుకులు, కిస్‌మిస్ ముక్కలను వేసి కలపాలి • చివరిగా యాలకులను పొడిచేసి వేయాలి • ప్లేటుకును నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని వేయాలి • ప్లేటంతా సమంగా పరుచుకుని పైన కొద్దిగా పిస్తా, బాదం, జీడిపప్పు పలుకులు చల్లాలి • స్పూను పెట్టి పైన కూడా సమంగా వత్తుకుని ప్లేటుని రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి • రెండు గంటల తరువాత నచ్చిన ఆకారంలో ముక్కలు కట్‌చేసి సర్వ్ చేసుకోవాలి.



చిరోటీ



కావలసినవి: **మైదా** – ఒకటింబావు కప్పులు; **సూజీ రవ్వ** – కప్పు; **నెయ్యి** – రెండు టేబుల్ స్పూన్లు; **ఉప్పు** – చిటికెడు; **నూనె** – డీప్‌ఫ్రైకి సరిపడా; **పంచదార** – అరకప్పు; **యాలకులు** – మూడు; పిస్తా తురుము గార్నిష్‌కు సరిపడా.

పేస్టుకోసం: **బియ్యప్పిండి** – రెండు టేబుల్ స్పూన్లు; **నెయ్యి** – మూడు టేబుల్ స్పూన్లు.

తయారీ: కప్పు మైదా, సూజీరవ్వ, ఉప్పుని ఒక గిన్నెలో వేసి కలిపి పెట్టుకోవాలి • బాణలిలో నెయ్యి వేసి వేడెక్కనివ్వాలి. కాగిన నెయ్యిలో కలిపి పెట్టుకున్న మైదా మిశ్రమాన్ని వేసి వేయించాలి. • రెండు నిమిషాల తరువాత నీళ్లు చల్లుకుంటూ పూరీ పిండిలా కలుపుకోవాలి. • పిండి ముద్ద తయారయ్యాక దానిపై తడిబట్టని కప్పి రెండుగంటలు పక్కన పెట్టుకోవాలి. • ఇప్పుడు పంచదార, యాలకులను మిక్సీజార్‌లో వేసి మెత్తగా పొడిచేయాలి. • కరిగించిన నెయ్యిని బియ్యప్పిండిలో వేసి, పేస్టులా కలిపి పెట్టుకోవాలి. • రెండు గంటల తరువాత పిండి ముద్దను మరోసారి బాగా కలిపి దానిని చిన్నచిన్న ఉండలుగా చేయాలి. • ఒక్కో ఉండను చపాతీలా వత్తుకోవాలి. • మూడు చపాతీలు చేసిన తరువాత... ఒకదాని మీద ఒకటి పెట్టి పై చపాతీపైన టీస్పూను బియ్యప్పిండి పేస్టుని రాయాలి. తరువాత కొద్దిగా మైదాను చల్లాలి. • ఇప్పుడు చపాతీని మడతలు వేయాలి. ఒక్కో మడతకు టీ స్పూను బియ్యప్పిండి పేస్టు, కొద్దిగా మైదాను చల్లుకుంటూ చపాతీ మొత్తాన్ని మడత వేయాలి. • పూర్తయ్యాక చపాతీ రోల్స్‌ను అంగుళం ముక్కలుగా కట్ చేయాలి • ఒక్కోముక్కను గుండ్రంగా చేసి పూరీలా వత్తుకోవాలి • మరీ పలుచగా లేదా మరీ మందంగా కాకుండా ఒక మాదిరిగా వత్తుకుని మధ్యలో చిన్న రంధ్రం చేయాలి • ఇప్పుడు ఈ చపాతీలను సలసల కాగుతోన్న నూనెలో వేసి మీడియం మంట మీద లేత బంగారు వర్ణంలోకి మారేంత వరకు వేయిస్తే చిరోటీ రెడీ • చిరోటీలను ఒకదానిమీద ఒకటి పేర్చి, పైన పంచదార పొడి, పిస్తా తురుము చల్లి సర్వ్ చేసుకోవాలి.